
నేటి దినపత్రిక
సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం | 18 అక్టోబర్ 2024 | పేజీలు 8

## వైయస్ జగన్‌ని కలిసిన నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్ ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** గురువారం తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి నివాసం నందు నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు రూరల్ మండలం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు.

## వాల్మీకి చిత్రపటానికి ఘన నివాళి : ఎస్పీ



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీసు కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి ఎస్పీ కృష్ణ కాంత్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, సిబ్బందికి మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పెంపొందించుకోవాలన్నారు. రామాయణంను రచించిన గొప్ప వ్యక్తి వాల్మీకి, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే మధుర కావ్యం రామాయణమన్నారు. గొప్ప కావ్యాన్ని రచించి యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా వాల్మీకి మహర్షి సమాజానికి

-మిగతా 2లో

## ట్రంకు రోడ్డు విస్తరణ పనులకు సహకరించండి

2లో..



# తక్కువ ధరకే ఇసుక విక్రయం

- మరో 5 రోజుల్లో ఇసుక పూర్తి స్థాయిలో అందుబాటులోకి
- నెల్లూరు సిటీలో కొత్తగా మూడు ఇసుక రీచ్‌లు
- సెంట్రల్ డివైడర్లలో ఫ్లెక్సీలు నిషేధం
- గోడలకి పోస్టర్ అంటిస్తే.. పక్క రోజే తీసేస్తాం
- నగరాభివృద్ధికి ప్రజలందరూ సహకరించండి
- కాలువల్లో పూడిక తీయడం వల్లే చుక్క నీరు ఆగలేదు
- రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వెల్లడి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు కోరిక మేరక ఇసుకను తక్కువ ధరకే ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చూస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. గురువారం నెల్లూరు జిల్లాలోని కోవూరు, పెన్నానదిలో ప్రారంభం కానున్న ఇసుక రీచ్‌లను ఆయన జిల్లా కలెక్టర్ ఆనంద్, కమిషనర్ సూర్యతేజ, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సంబంధిత అధికారులు, టీడీపీ నేతలతో కలిసి సందర్శించారు. ఇసుక రీచ్‌లను వివరాలను కలెక్టర్‌ను ఆయన అడిగి తెలుసుకున్నారు. ముందుగా స్థానికులు మంత్రి నారాయణను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుప్రీం కోర్టు ఆదేశాలు మేరకు జూన్ నుండి అక్టోబర్ 15 వరకు డ్రెడ్జింగ్ చేయొచ్చు కానీ ఓపెన్‌గా ఇసుక తీయకూడదు అని చెప్పడంతో ఇసుక కొరత కొంతమేర ఉందని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వలన ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో మూడు స్టాక్ పాయింట్లలో 6వేల టన్నుల ఇసుక తీస్తున్నామన్నారు. ఈ ఆరువేల టన్నుల ఇసుకన మన జిల్లాకే కాకుండా ఇతర జిల్లాలైన ప్రకాశం, బాపట్లకు కూడా పంపించాలని చెప్పడంతో అందువల్లే కొంత ఏర్పడిన మాట వాస్తవమేనన్నారు. ఆ ఇబ్బందిని అధిగ మించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నెల్లూరు సిటీలో కొత్తగా సోమవారం నుండి మూడు ఇసుక రీచ్‌లు రాబోతున్నాయని చెప్పారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా మరో నాలుగు ఇసుక రీచ్‌లు వస్తాయన్నారు. అలాగే ఇతర ప్రాంతాల్లో కూడా రివ్యూ చేయాలని ఇప్పటికే కలెక్టర్‌ను ఆదేశించడం జరిగిందన్నారు. రేటు తగ్గాలంటే ఇసుక సప్లయ్ పెరగాలని తెలిపారు. నిన్న జరిగిన కేబినెట్‌లో ఇసుక విక్రయాలపై సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారన్నారు. అన్నీ రీచ్‌లు అందుబాటులోకి వస్తే జిల్లాలో రోజుకు 22వేల టన్నులు ఇసుక అందుబాటులోకి వస్తుందని చెప్పారు. మరో 5 రోజుల్లో ఇసుక పూర్తి స్థాయిలో అందుబాటులో వుంటుందన్నారు. నెల్లూరు సిటీలోని కాలువల్లో పూడికలు తీయడం వల్లే ఎక్కడ కూడా వరద నీరు ఆగలేదన్నారు. సిటీ అందంగా మారాలన్న ఉద్దేశంతో సెంట్రల్ డివైడర్లలో పోస్టర్లను నిషేధిస్తున్నామన్నారు. ఆల్ రెడీ కొన్ని రాష్ట్రాల్లో దీనిని చట్టం చేశారని త్వరలోనే

-మిగతా 2లో

### పల్లె పండుగతో గ్రామీణాభివృద్ధికి

# 82 లక్షలతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

- రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలు
- పల్లెటూళ్లకు పూర్వ వైభవం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో పల్లెటూళ్ళు ప్రగతిబాట పట్టనున్నాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొనేందుకు మైపాడు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి, దూరు కళ్యాణ్ రెడ్డి సారధ్యంలో పడమటపాళెం మత్స్యకారులు ఘన స్వాగతం పలికారు. మత్స్యకార సంఘాలకు చెందిన పెద్ద కాపులు శాలువాలు పూల బొకేలతో సన్మానించారు. పడమటపాలెం మత్స్యకార కాలనీలో నిర్మిస్తున్న బంగారమ్మ ఆలయ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం 10లక్షల వ్యయంతో మైపాడు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, 82లక్షల రూపాయల వ్యయంతో ఇందుకూరుపేట మండలంలోని వివిధ గ్రామాలలో జరగనున్న అభివృద్ధి పనులకు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు, నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆగస్టు 23 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభల ద్వారా తీర్మానాలు చేసి 13వేల 326 గ్రామ పంచాయితీల్లో 4,500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులు చేస్తూ పల్లెలకు పూర్వవైభవం తెచ్చే దిశగా కృషి చేస్తోందన్నారు. కాంట్రాక్టర్ల ప్రమేయం లేకుండా గ్రామస్థులే నాణ్యతా ప్రమాణాలు పాటించి అభివృద్ధి పనులు చేసుకోవాలని సూచించారు. రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట పండుగగా ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. పల్లె పండుగ పేరిట దశల వారీగా ప్రతి గ్రామానికి ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందించే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం

-మిగతా 2లో

### సమిష్టి కృషితో విపత్తును..

# సమర్ధవంతంగా ఎదుర్కొన్నాం

**- కమిషనర్ సూర్యతేజ**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర వ్యాప్తంగా గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ప్రాణ ఆస్థి నష్టాలు జరగకుండా నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారుల సమిష్టి కృషితో సమర్ధవంతంగా సహాయక చర్యలను చేపట్టామని కమిషనర్ సూర్యతేజ పేర్కొన్నారు. అన్ని విభాగాల అధికారులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. భారీ వర్షాల సమయంలో సహాయక చర్యల్లో పాల్గొని, విధుల్లో నిబద్ధత పాటించిన అధికారులు, సిబ్బంది సేవలను అభినందించారు. గత మూడురోజులుగా నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో సహాయక చర్యల్లో పాల్గొని జనజీవనానికి ఏలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుంటూ విపత్తును ధీటుగా ఎదుర్కున్నామని కమిషనర్ వివరించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి, వారిని పునరావాస కేంద్రాలకు తరలించి సంరక్షించే ప్రక్రియను ఆశించిన స్థాయిలో పూర్తి చేశామని కమిషనర్ తెలియజేశారు. అండర్ బ్రిడ్జిలలో నీరు నిల్వవుండకుండా నిరంతరం మోటార్ల సహాయంతో తోడివేస్తూ వాహనచోదకులు అసౌకర్యానికి

-మిగతా 2లో

# ట్రంకు రోడ్డు విస్తరణ పనులకు సహకరించండి

## మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ట్రంకు రోడ్డు విస్తరణలో భాగంగా ట్రాఫిక్ రద్దీ కారణంగా ప్రజలు రాకపోక సౌకర్యాలు కలగకుండా ఉండేందుకు కావలి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి రూపకల్పన చేశారని, వారి ఆదేశాల మేరకు గురువారం కావలి పట్టణంలోని ట్రంక్ రోడ్లో ఉన్న ఆక్రమణలను లను తొలగిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రజల రద్దీని దృష్టిలో పెట్టుకొని ద్విచక్ర,కారు, వాహనదారులు ప్రమాదాలు గురికాకుండా ప్రజలు సౌకర్యవంతంగా ఉండేందుకు ఆక్రమణదారులు ప్రజలు రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కావలి పట్టణం సుందరంగా తీర్చిదిద్దేందుకు పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు, వస్తువులు కొనేందుకు షాపుకి వచ్చినప్పుడు కనీసం ద్విచక్ర వాహనం పెట్టుకోవడానికి కూడా స్థలము లేకుండా అనేక విధాలుగా పట్టణ ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రహించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కావలి మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పోలీసులు పాల్గొని, ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా చూడడం జరిగింది.

## పల్లె పండుగతో గ్రామీణాభివృద్ధికి

# 82 లక్షలతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన



*(మొదటి పేజీ తరువాయి)*

శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు, మెరుగైన పారిశుధ్య నిర్వహణకై డ్రైన్లు లాంటి మౌళిక సదుపాయాలను కల్పించే కార్యక్రమమే పల్లె పండుగని వెల్లడించారు. ఓ వైపు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే మరో వైపు కనీస వసతులు లేని పల్లెటూళ్లకు మౌలిక కల్పిస్తూ సంక్షేమంతో పాటు అభివృద్ధి సాధించగల సామర్థ్యం ముఖ్యమంత్రి చంద్రబాబుకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాగేంద్ర, పంచాయతీ రాజ్ ఏఈ ఖాదర్ మస్తాన్, టీడీపీ మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, తెలుగుదేశం సీనియర్ నాయకులు కొండూరు సుధాకర్ రెడ్డి, మండల టీడీపీ నాయకులు కైలాసం ఆదిశేషా రెడ్డి, చెంచు కిషోర్ యాదవ్, టీడీపీ రాష్ట ముదిరాజ్ సంఘ అధ్యక్షులు పీఎల్ రావు, బిజెపి సీనియర్ నాయకులు దువ్వూరు రాధా కృష్ణా రెడ్డి, కోవూరు నియోజకవర్గ జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సురేంద్ర, నరసింహ, టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, కోవూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ ప్రసాద్, ఇందుకూరుపేట సబ్‌ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి, బిజెపి నాయకులకు కేతిరెడ్డి అవినాష్ రెడ్డి మత్స్యకార సంఘాల పెద్ద కాపులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** భారతజాతి మొత్తాన్ని ఐక్యంగా ఉంచే గొప్ప భావజాలం గల మహాకావ్యం రామాయణమని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ పేర్కొన్నారు. గురువారం నెల్లూరులో కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో వాల్మీకి మహర్షి జయంతిని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత బీసీ నాయకులు వెంట రాగా జ్యోతి ప్రజ్వలన అనంతరం మహర్షి వాల్మీకి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలంకరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారతజాతి మొత్తాన్ని ఐక్యంగా ఉంచే గొప్ప మహాకావ్యం రామాయణమని, అటువంటి సుందర కావ్యాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. రామాయణాన్ని ప్రతి ఒక్కరూ చిన్నప్పటినుండి వింటూ ఉంటారని, కానీ జీవితంలో ఎదిగే కొద్దీ రామాయణ మహాకావ్య స్ఫూర్తి అందరికీ అర్థమవుతుందన్నారు. భారతదేశంలోని ప్రతి గ్రామంలో రామాయణ ఇతిహాస గాథ విన్పిస్తూ ఉంటుందన్నారు. దేశమంతటిని ఒకటిగా నిలిపే శక్తి రామాయణ మహాకావ్యానికే ఉందన్నారు. మరో వెయ్యేళ్ళు గడిచినప్పటికీ రామాయణ మహాకావ్యం ప్రజల మనసుల్లో ఎప్పటికీ నిలిచి ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ వసతి గృహాల్లో ఎక్కువగా పేద పిల్లలు ఉంటారని, అటువంటి వసతి గృహాలను అభివృద్ధి చేయడానికి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా కృషి చేస్తామన్నారు. ఏడు ఖండాలుగా విభజించిన రామాయణ మహా కావ్యం ఎంతో సుందరమైందని, సీతారాముల గుణగణాలను స్తుతిస్తూ బీసీ నాయకులు చల్లా వెంకటసుబ్బయ్య రామాయణ శ్లోకాలను వీనుల విందుగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ లవన్న, వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల్ బాబు యాదవ్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారి ప్రసూన, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శ్రీనివాసులు, బీసీ నాయకులు బూదాటి రాధాకృష్ణయ్య, జనార్ధన్, నాగరాజారావు, వెంకటసుబ్బయ్య, హజరతయ్య, కోటేశ్వరరావు, మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మెస్ భోజనంలో విషపూరిత జెర్రి..

**నెల్లూరు/నవాబుపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని బృందా వనంలో గల గణేష్ మెస్ అన్నంలో విషపూరిత జెర్రీ బయటపడటంతో భోజన ప్రియులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి మెస్‌లలో భోజనం చేయడం వలన అనారోగ్యానికి గురవడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి మెస్‌ల మీద ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.




## వాల్మీకి చిత్రపటానికి ఘన నివాళి : ఎస్పీ



*(మొదటి పేజీ తరువాయి)*

అందించడం గొప్ప విషయమన్నారు. రామాయణ కర్త వాల్మీకి స్వగుణ ధర్మముతో మహర్షిగా రూపాంతరం చెందడమే గాక ఆదికవిగా ఎంతో గౌరవించబడి, సాంప్రదాయ రచయితగా కీర్తించబడ్డారని కొనియాడారు. ఆధునిక సమాజంలో మనం ఉపయోగించే ప్రసార కౌశలాలు, కార్యనిర్వహణ కౌశలాలు, ప్రశాసనం, నగర, గ్రామీణ నిర్మాణ యోజన, సార్ధకమైన వ్యూహ రచనా నిర్మాణం, ఆంతరిక రక్షణా పద్ధతి, యుద్ధ వ్యూహరచన మొదలైనవాటికి రామాయణ రచన నిధి వంటిదని, ఇంత విలువైన సత్యాలను చెప్పి, ఇంతటి మహత్తర కావ్యాన్ని అందించిన కవి వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో అందరూ నడవాలని సూచించారు. వాల్మీకి జయంతి సంధర్భంగా వారు ప్రబోధించిన ఆశయాలను, పవిత్రమైన ఆలోచనలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సౌజన్య, డీఎస్పీలు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐలుబి శ్రీనివాసులు రెడ్డి, వెంకటేశ్వరరావు, ఇబ్బంది పాల్గొనారు.

## సమిష్టి కృషితో విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొన్నాం

*(మొదటి పేజీ తరువాయి)*

గురవకుండా చర్యలు తీసుకున్నామని, అదే విధంగా కొన్ని డివిజనుల్లో ఇప్పటికీ కొన్ని డ్రైను కాలువలు, ప్రధాన పారుదల కాలువలలో జెసిబి వాహనాల సహాయంతో పూడికతీత పనులను కొనసాగిస్తూనే ఉన్నాయని, పూర్తిస్థాయిలో ప్రక్షాళన దిశగా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ స్పష్టం చేశారు.

## ఊపిరి పీల్చుకున్న జనం..

### తప్పిన వాయుగుండం ముప్పు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** గత రెండు రోజులు వాయుగుండం ప్రభావంతో ఎడ తెరపని వర్షం కురిసింది. దీంతో ముంపు ప్రాంత ప్రజల్లో కొంత కలవరం కలిగింది. అయితే మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ముందుస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించడంతో కొన్ని కాలువలలో పూడిక తీయడంతో వరద నీరు ఆటంకం లేకుండా పోయింది. బుధవారం తెల్ల వారుజామున వాయుగుండం తీరని దాటడంతో గురువారం ఉదయం నుంచి వాతావరణం మారింది ఎండ కాస్తుంది. మొత్తం మీద వాయుగుండ ముప్పు తప్పడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

## తక్కువ ధరకే ఇసుక విక్రయం



*(మొదటి పేజీ తరువాయి)*

మన రాష్ట్రంలో కూడా చట్టం చేస్తామని చెప్పారు. అలాగే నగరంలోని గోడలకు ఎవరైనా పోస్టర్లు అంటిస్తే పక్క రోజే తీసేస్తామన్నారు. ఫ్లెక్సీలు కూడా 48 గంటలు మాత్రమే ఉంచుకోవాలని ఆ తరువాత వాటిని కూడా తీసేయాలని అందుకు ప్రజలందరూ సహకరించాలని మంత్రి కోరారు. అదే విధంగా రోడ్లపై ఆవులు, పశువులు ఉండడం కరెక్ట్ కాదన్నారు. ఎవరి వారు పశువులను వారే షెడ్లలో ఉంచుకోవాలని కోరారు. ముఖ్యంగా రూ.54 కోట్లతో సిటీలో డ్రైన్లు డిజైన్ చేయమని ఇప్పటికే అధికారుల్ని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ విధంగా నెల్లూరు సిటీని వన్ బై వన్ డెవలప్ చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. నగరాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని మరోసారి మంత్రి నారాయణ విజ్ఞప్తి చేశారు.

**CHANGE OF NAME**

I, RACHALA SREENIASULU (Old Name) resident of Gollapalle, B Chiruvella, Atmakur, SPSR Nellore Dt. (A.P) do hereby change my name as **RACHALA SRINIVASULU S/o RACHALA VENKATA SUBBAIAH** (New Name)

**CHANGE OF NAME**

I, KARISHMA JAIN W/o ANKIT JAIN, residing at D.No. 17/437, DG Royal Empire, Flat No. 20, opp.ZP Office, Barkas Centre, Achari Street, Nellore, SPSR Nellore Dt.(AP) Parents of declare that my son name has changed to **KARV JAIN S/o ANKIT JAIN** (New Name) Instead of JAIN KARV S/o ANKIT JAIN BHAWARLAL bearing Passport No. T3251079 (Old Name)

**CHANGE OF NAME**

I, SHAIK AKBAR S/o SHAIK KALESHA (Old Name) bearing Passport No. L9045060 resident of Korimerla Village, Sangam Mandalam, SPSR Nellore Dt. (A.P) do hereby change my name as **AKBAR KALESHA SHAIKH S/o KALESHA SHAIK** (New Name)

# పొంగూరు రమాదేవి జన్మదిన వేడుకలు



**నెల్లూరు/నవాబుపేట, మేజర్‌న్యూస్ :** నారాయణ హాస్పిటల్లో అందరికీ అందుబాటులో ఉండే విధంగా నారాయణ హెరీల్ బాడీ హెల్త్ చెకప్.. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి జన్మదిన వేడుకలను నారాయణ వైద్య విద్యా సంస్థల సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్ రెడ్డి సిబ్బందితో కలసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డాక్టర్ బి.హరిచంద్ర ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. పొంగూరు రమాదేవ జన్మదినాన్ని పురస్కరించుకుని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా నారాయణ హెరీల్ బాడీ హెల్త్ చెకప్ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సుమారు రూ.12000/- రూపాయలు ఖరీదు చేసే వైద్య పరీక్షలను కేవలం రూ.4999/-లకే అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఆధునిక జీవనశైలి, జంక్ఫుడ్, ఊబకాయం, వ్యాయామం లేకపోవడం తదితర కారణాల వలన చిన్న వయస్సులోనే జబ్బుల బారిన పడుతున్నారని, 40సంవత్సరాలు పైబడిన వారందరూ ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. హెల్త్ చెకప్లోని పరీక్షల వివరాలతో కూడిన పోస్టర్ను ఆయన విడుదల చేశారు. ఈ సదుపాయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ.. పొంగూరు రమాదేవి జన్మదినాన్ని పురస్కరించుకుని వైద్యులు, సిబ్బందితో కలసి శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషంగా ఉందని, ఈ శుభదినాన ప్రత్యేకమైన నారాయణ హెరీల్ బాడీ హెల్త్ చెకప్‌ను ప్రారంభించడం అభినందనీయమని, సుమారు 30 రకాల వైద్య పరీక్షలతోపాటు అవసరమైన డాక్టర్ల కన్సల్టేషన్తో కలిపి ఈ నారాయణ హెరీల్ బాడీ హెల్త్ చెకప్ను రూపొందించిన హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు. ఈ హెల్త్ చెకప్‌ను అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ దంతవైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అజయ్ రెజినాల్డ్, అకడమిక్ డీన్ డాక్టర్ శివకుమార్, డిప్యూటి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్కాంత్, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సతీష్, డాక్టర్ ప్రభాకర్, ఆపరేషన్స్ హెడ్ రామారావు, మునిశంకర్, ఏజీఎం శేఖర్ రెడ్డి, వైద్యులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ అఖండ విజయంలో ముస్లిం మైనారిటీలది కీలక పాత్ర



- నారాయణ చొరవతోనే షాదీమంజిల్ నిర్మాణం
- టీడీపీ మైనారిటీలకు అండగా ఉంటుంది
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పదికి పది శాసనసభ రెండు ఎంపి స్థానాలు టిడిపి గెలవడంతో ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులు కీలకపాత్ర పోషించారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. మంత్రి నారాయణతో కలిసి నెల్లూరు నగరం 43 వ డివిజన్ పరిధిలోని కోటమిట్ట షాదీమంజిల్ లో మౌలిక సదుపాయాలకు సంబంధించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులు కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అతి తక్కువ ఖర్చుతో ముస్లిం సోదరులు శుభకార్యాల చేసుకోవడం గత తెలుగుదేశం పాలనలో మంత్రి నారాయణ చొరవతో ఈ షాదీ మంజిల్ నిర్మించడం జరిగిందన్నారు. ఈ షాదీమంజిల్‌లో శుభకార్యాలు చేసుకునే ముస్లిం సోదరులకు ఆర్థిక భారం తగ్గించాలన్న మంత్రి నారాయణ సూచన మేరకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి 10లక్షలు ఆర్థిక సహాయం అందించారన్నారు. ఈ షాదీమంజిల్‌లో శుభకార్యాలు చేసుకునే ముస్లిం సోదరులకు ఆర్థికభారం కాకూడని చైర్లు, టేబుల్స్, వంట పాత్రలు లాంటి కొన్ని మౌలిక సదుపాయాల కోసం మంత్రి నారాయణ చొరవ తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ సేవా కార్యంలో నెల్లూరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని భాగస్వాముల్ని మంత్రి నారాయణకి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ సూర్యతేజ, రాష్ట వక్ఫ్ బోర్డు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి రాష్ట కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు నగర మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, స్థానిక టిడిపి నాయకులు జాఫర్ షరీఫ్(జాకీర్), జాఫర్ మొహిద్దీన్, ఖలీల్, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

# పునరావాసకేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో పావని



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, వాయుగుండం ప్రభావంతో గత నాలుగురోజులుగా వర్షాలు కురుస్తుండడంతో తొలిరోజే లోతట్టుప్రాంతాలకు చెందిన 45కుటుంబాలకు చెందిన 150మందిని సురక్షితకేంద్రాలను తరలించగా అందులో కరటంపాడులో 15కుటుంబాల గిరిజనులను సమీపంలోని అంగన్‌వాడీకేంద్రంకు తరలించగా ఆ కేంద్రాన్ని గురువారం స్థానిక ఆర్డీవో భూమి రెడ్డి పావని పరిశీలించారు. ఈ కేంద్రంలో బుధవారం బాధితులకు మధ్యాహ్నం భోజనం పెట్టలేదన్న ప్రచారం సాగగా స్పందించిన ఆర్డీవో ఈ పునరావాసకేంద్రాన్ని పరిశీలించారు. అక్కడున్న బాధితులతో మాట్లాడారు. తమకు ఎలాంటి ఇబ్బందులు లేవని, మూడుపూటలా ఆహారం అందిస్తున్నారని, ఎలాంటి అసౌకర్యం లేదని వారు ఆర్డీవోకు వివరించారు. అక్కడి వసతులను గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. ఏదేని సమస్యలుంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆర్డీవో వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహశిల్దారు వి.సుధీర్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో దేవాలయ కమిటీలు ఏర్పాటుకు రంగం సిద్ధం?

### ఇక నోటిఫికేషన్.. రెండో విడత నామినేటెడ్ పదవులు భర్తీ..

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నామినేటెడ్ పదవులకోసం ఎదురు చూస్తున్న ఆశా వాహుల కోసం త్వరలో నే కొన్ని నామినేటెడ్ పదవులు భర్తీకీ రంగం సిద్దమైనట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగా దేవాలయ ధర్మ కర్తల పాలక మండళ్ళకు నోటిఫికేషన్ రావచ్చని సమాచారం. రాష్ట్రంలో ప్రభుత్వం మారి నాలుగు నెల్లలు కావస్తున్న క్రమంలో చాలా మంది టీడీపీ, బీజేపీ జనసేన నాయకులు తమకు పదవులు వస్తాయని ఆశిస్తున్నారు. ఆదిశగా తమ నేతల వద్ద పదవులప్రస్థాపన తెస్తున్నారని ప్రచారం జరుగుతుంది. కొందరికి దేవాలయ కమిటీలలో స్థానంకల్పించేందుకు రంగం సిద్ధం చేసినట్లు పలువురు ద్వితీయ స్థాయి నాయకులు అంటున్నరు. మార్కెటింగ్ కమిటీకీ దాదాపు పేర్లు ఖరారు. మార్కెటింగ్ కమిటీకీ ఇప్పటికే పలువురు పేర్లు ఖరరైనట్టు తెలిసింది. త్వరలో నే ఈకమిటీ పై స్పష్టత రానున్నది.

## ఇసుక ధరలు సాధారణ స్థితికి చేరుకోవాలి

### పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో రాబోయే సోమవారం నాటికి ఇసుక ధరలు సాధారణ స్థితికి చేరుకోవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో పికె పాడు, మినగల్లు, ఇరువూరు, పల్లిపాడు ఇసుక రీచ్లల్లో కూలీల ఖర్చులు, లోడింగ్ చార్జీలు, రవాణా చార్జీలు తదితర పనులు చేయుటకు దాఖలైన టెండర్ల పరిశీలన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. కేవలం రవాణా ఖర్చులు భరిస్తూ ఇసుకను ఉచితంగా ఇవ్వాలనే ధ్యేయంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇటీవలి క్యాబినెట్ సమావేశంలో కూడా సీఎం ఇసుక పంపిణీ విషయమై స్పష్టమైన ఆదేశాలివ్వడం జరిగిందన్నారు. సీఎం ఆలోచనల మేరకు అవసరమైన వారికి ఇసుకను ఉచితంగా అందించుటకు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఈనెల 21వ తేదీ నాటికి ఇసుక ధరలు సాధారణ స్థితికి ఖచ్చితంగా చేరాలన్నారు. ఇసుక రీచ్‌ల విషయమై అక్టోబర్ 15 వరకు ఎటువంటి చర్యలు చేపట్టరాదని సుప్రీంకోర్టు, హరిత ట్రిబ్యునల్ ఆదేశాలున్నందున, ప్రస్తుతం ఇసుక పంపిణీకి తదుపరి చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో మొత్తం పది స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 4 ఓపెన్ రీచ్‌లలో దాఖలైన టెండర్ల పరిశీలన జాయింట్ కలెక్టర్ సమక్షంలో వీడియో సాక్షిగా పరిశీలన జరుపుతున్నామన్నారు. నిబంధనల మేరకు కూలీలకు చెల్లించాల్సిన కూలీ ఖర్చులు, లోడింగ్ అన్లోడింగ్ చార్జీలు, రవాణా చార్జీలు, ఆయిల్ ఖర్చులు తదితర అన్ని ఖర్చులకు పరిగణలోకి తీసుకొని ధరలు నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఆయా ఖర్చులను గమనంలోకి తీసుకో కుండా అతి తక్కువ ధర కోట్ చేసిన వారిని ఎంపిక చేయలేమని, వారి సాంకేతిక అర్హతలను పరిశీలించిన పిదప నిబంధనలకు లోబడి మాత్రమే ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. తక్కువ ధర కోట్ చేసి, అనంతరం ప్రజలను ఇబ్బంది పెట్టే ఎటువంటి చర్యలను ప్రోత్సహించమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.

**CHANGE OF NAME**

I, BHAVARALALJI SHAH RATANKUMARI (Old Name) Bearing Passport No. E5479353 resident of D.No. 1-18-1/348, Achari Street, Opp. Indira Cloth Centre Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **SHEETAL JAIN W/o SHRIPAL G JAIN** (New Name)

**CHANGE OF NAME**

I, JAIN KARISHMA W/O ANKIT JAIN BHAWARLAL (Old Name) bearing Passport No. S6250705 resident of D.No. 17/437, DG Royal Empire, Flat No. 20, Opp. ZP Office, Barkas centre, Achari Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **KARISHMA JAIN** (New Name) W/O ANKIT JAIN

**CHANGE OF NAME**

I, ANKIT JAIN BHAWARLAL (Old Name) resident of D.No. 17/437, DG Royal Empire, Flat No.20, Opp. ZP Office, Barkas Centre, Achari Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **ANKIT JAIN S/o BHAWARLAL JAIN** (New Name)

# వరద బాధితులకు సహాయం చేసిన విశ్వదయ విద్యాసంస్థలు



**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల విజయవాడలో కురిసిన భారీ వర్షాలకు చాలా ప్రాంతాల్లో వరద నష్టం జరిగింది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సమాజంలో తమవంతుగా చేయూతనివ్వడంలో విశ్వదయ సమస్త ముందంజలో ఉంటుంది. ఇటీవల కాలంలో విజయవాడ పరిసర ప్రాంతాల్లో జరిగిన వరదల కారణంగా భారీ ప్రాణ నష్టం ఆస్తి పంట నష్టాలకు చేయూతగా విశ్వదయ విద్యాసంస్థలు బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి లక్ష రూపాయలు చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేశారు. ఈ విరాళాన్ని స్వచ్ఛందం గా విశ్వ దయ బాలుర ఉన్నత పాఠశాల, బాలిక ఉన్నత పాఠశాల, జవహర్ భారతి జూనియర్ కళాశాల, జవహర్ భారతి డిగ్రీ కళాశాల, జవహర్ భారతి నర్సింగ్ కళాశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సమకూర్చి ఈ చెక్కును జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడి చేతుల మీదగా ఎమ్మెల్యేకి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఆర్.మల్యాద్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శామ్యూల్ రాజ్, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ బ్యూలా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.నాగేశ్వరరావు ఎస్కె అయూబ్ ఖాన్ బహుమతి, డిగ్రీ కళాశాల లైబ్రేరియన్ కె. బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంత వాసులకు ఆహారం పంపిణీ



**కావలి, మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే కావలి పట్టణంలో వరదల కారణంగా లోతట్టు ప్రాంతాలైన కావలి చెరువు కట్ట సంఘం బీజీ కాలేజీ రోడ్డు, అన్నపుగుంట కాలనీ, మరియు బస్టాండు, రైల్వే స్టేషన్‌లో వరదల కారణంగా ఆహారం లేనివారికి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు 35వ వార్డ్ యువ నాయకులు మల్లి, రాము ఆధ్వర్యంలో ఆహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రాము మాట్లాడుతూ.. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని స్పూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ చేవూరు జీవన్, మనోహర్, సుధాకర్, ప్రసన్నకుమార్, గోపీకృష్ణ, శ్రీను, నూరు, న్యాయవాది అభి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాలలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అసోసియేట్ డీన్ అధ్యక్షత వహించి మహర్షి వాల్మీకి గురించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వాల్మీకి సాహిత్యంలో పేరు ఎన్నిక గల కవి, రామ రామ అని తపస్సు చేసిన వారు మహర్షి, అలాగే రాముడు జీవిత చరిత్రను రామాయణంగా వ్రాశాడని, ఈయనను సంస్కృత భాషకు ఆదికవిగా గుర్తించారని, వాల్మీకి రామాయణంను తెలుగు అనువాదం కీర్తిశేషులు పురిపండా అప్పలస్వామి వాల్మీకిగా పిలవబడుతున్న మహర్షి పేరు రత్నాకరుడు, అలాగే వాల్మీకి రాసిన రామాయణం అంటే భారతీయులకు అత్యంత విశ్వాసమని వివరించారు. రామాయణం వాల్మీకిచే వ్రాయబడి 24,000 శ్లోకాలు, ఏడు ఖండాలు (కణాలు) ఉన్నాయని దాదాపు రామాయణం 4,80,002 పదాలతో రూపొందించబడిందని వివరించారు.

ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ జి.రమేష్, డాక్టర్ దుర్గాప్రసాద్, సీనియర్ ప్రొఫెసర్లు డాక్టర్ గోపికృష్ణ, బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డీఈఓ కార్యాలయంలో వాల్మీకి జయంతి



**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో రామాయణ కావ్య రచయిత వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాల్మీకి రచించిన రామాయణం యావత్ భారతదేశానికి దిక్సూచి వంటిదని, రామాయణం ద్వారా మనం అనేక విషయాలు నేర్చుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీఎంసీలకు చేరిన జలాశయ నీటి నిల్వ

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల జలాశయంలో నీటినిల్వ 55 టీఎంసీలకు చేరింది.తుఫాను ప్రభావ నేపథ్యంలో సోమశిల ప్రాజెక్టుకు వరద నీరు క్రమ క్రమంగా పెరుగుతూ వచ్చింది. నాలుగు రోజుల్లో 5 టీఎంసీల నీటి నిల్వ పెరిగింది. ప్రస్తుతం జలాశయంలో 55 టీఎంసీలు నీటి మట్టం ఉండగా, లోతట్టు ప్రాంతాల నుండి 40,000 క్యూసెక్కుల వరదనీరు వస్తోంది. కడప బద్వేల్ తదితర ప్రాంతాల్లో ఇంకా మేఘావృత్త పరిస్థితులు నెలకొని ఉన్నాయి. రాబోవు 24 గంటల్లో మరింత వరద నీరు సోమశిలకు వచ్చే చేరే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి.

## కోరం లేక మండల సభ వాయిదా

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులో కోరం లేక గురువారం జరగాల్సిన మండల సభవాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 12 మంది ఎంపీటీసీ సభ్యులకు గాను కేవలం ఇద్దరు మాత్రమే హాజరయ్యారని అన్నారు. ఎంపీపీ ఇనగ నూరు మోహన్ రెడ్డి కూడా హాజరు కాకపోవడంతో సభను వాయిదా వేసామన్నారు. సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామన్నారు.

# కంది, మినుము పంటలలో జాగ్రత్తలు పాటించండి




**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** అల్పపీడనం ప్రభావంతో కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని కంది, మినుము పంటలను మండల వ్యవసాయ అధికారి రవికుమార్ గురువారం పరిశీలించి రైతులకు పలు సూచన సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రవికుమార్ మాట్లాడుతూ.. మండలంలోని మినుము పంట 700 ఎకరాలలో, కందిపంట 350 ఎకరాలలో రైతులు సాగు చేయటం జరిగిందని తెలిపారు. అధిక వర్షాల సమయంలో భూమిలో తేమ శాతం ఎక్కువగా ఉండటం వలన మొక్కలు భూమిలో నుండి పోషకాలను సంగ్రహించే శక్తి కోల్పోయి మొక్కలు పసుపు రంగులోకి మారి చనిపోయే అవకాశం ఉంది కాబట్టి మొక్కలకు పిచికారీ రూపంలో పోషకాలను అందించాలని తెలియజేశారు. అధిక వర్షాల సమయంలో కలుపు సమస్య ఎక్కువగా ఉంటుంది కనుక వాటిని నివారించేందుకు ఒక లీటరు నీటికి 10 గ్రాముల 19:19:19 లేదా 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ (13-0-45) తోపాటు 3 గ్రాముల అన్నభేది, అర గ్రాము నిమ్మ ఉప్పు చొప్పున కలిపి మొక్కలపై పిచికారి చేసుకున్నట్లయితే పంటను కాపాడుకోవచ్చును అని తెలిపారు. ఒకవేళ అంతరకృషి సాధ్యం కానీ పరిస్థితులలో కంది, మినుము పంటలో సూచించిన కలుపు నివారణ రసాయనాలు అయినటువంటి క్విజలోఫాప్ ఇథైల్ 5శాతం (టర్గా సూపర్) 400 మిల్లీలీటర్లు ఒక ఎకరాకు లేదా ఫెనాక్సా ప్రాప్ ఇథైల్ 9శాతం (విప్ సూపర్) 250 మిల్లీ లీటర్లు ఒక ఎకరాకు చొప్పున 200 లీటర్ల నీటితో కలిపి పిచికారి చేసుకున్నట్లయితే సన్న ఆకు కలుపును నివారించుకోవచ్చు అని తెలిపారు. వెడల్పాకు గడ్డి ఉన్నప్పుడు ఒక ఎకరాకు 200 మిల్లీలీటర్ల ఇమజితపైర్ (పర్స్యూట్) మందును నీటితో కలిపి పిచికారి చేసుకున్నట్లయితే కలుపును సమర్థవంతంగా నిర్మూలించవచ్చని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కూండ్ల చంద్రశేఖర్, కనసాని వెంకటేశ్వర్లు, రైతులు నల్లగొర్ల వెంగళరావు, రాయవరపు రత్నం, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన జనసేన నాయకులు గాంధీ



**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** సీతారాంపురం మండలం ఎస్ఐ శివకృష్ణారెడ్డిని మండల జనసేన పార్టీ సమన్వయకర్త భోగినేని కాశీరావు గాంధీ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. మారుమూల మూడు జిల్లాల సరిహద్దు మండలం సీతారాంపురం మండలం అని ఇక్కడ ప్రజలు సున్నితంగా ఉంటారని వారికి పోలీస్ శాఖ పై నమ్మకం పెంచే విధంగా విధి నిర్వహణ చేయాలని కోరారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఏ కార్యక్రమానికైనా జనసేన పార్టీ నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పలు సందర్భాలలో జన సైనికులతో మాట్లాడుతూ ప్రజలకి పోలీసులకి ఫ్రెండ్లీ నేచర్ ఉండాలని, కష్టం వచ్చిన ప్రతి ఒక్కరికి కన్నీళ్లు తుడిచే శాఖ ఏదైనా ఉంటే అది పోలీస్ శాఖ అని చెప్పారని, ఈ శాఖ ప్రజల్లో నమ్మకం కలిగించేందుకు ఎప్పుడు జన సైనికులు ముందుండాలని తెలిపారని గుర్తు చేశారు.

# వీఎస్‌యు ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో పేదరిక నివారణ దినోత్సవం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో పేదరిక నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయభాస్కరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదరికం సమాజంలో ప్రధాన సమస్యగా నిలిచిందని, దాని నివారణకు ప్రతిఒక్కరూ చైతన్యవంతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పేదరికం వల్ల ప్రజలు విద్య, ఆరోగ్యం, ఆర్థిక భద్రత వంటి అనేక అంశాల్లో వెనుకబడి పోతారని, దీని నివారణకు యువత కీలక పాత్ర పోషించగలదని తెలిపారు. విద్య మాత్రమే ఒక వ్యక్తిని పేదరికం నుంచి బయటపడేసి, సమాజంలో స్థిరమైన భవిష్యత్తు ఇవ్వగలదని ఆయన అన్నారు. అనంతరం విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత మాట్లాడుతూ.. పేదరికం సమాజాన్ని వెనుకబాటుకు నెడుతున్న ఒక ప్రధాన సమస్యగా ఉందని, దాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. విద్యతో పాటు మహిళా సాధికారత, సామాజిక న్యాయం, సమానత్వం వంటి అంశాలు కూడా పేదరికాన్ని తగ్గించడంలో కీలకమైన పాత్ర వహిస్తాయని ఆమె వివరించారు. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల కృషిని ప్రశంసిస్తూ, ఈ తరహా కార్యక్రమాలు యువతలో సామాజిక బాధ్యతలను పెంపొందించి, సమాజంలో మార్పు తీసుకు రావడంలో అవగాహన కలిగిస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. స్టడీ టూర్‌లో భాగంగా డీకేడబ్ల్యూ జూనియర్ కళాశాల విద్యార్థినులు వీఎస్‌యును సందర్శించారు. వారితో కూడా ఉపకులపతి పేదరిక నిర్మూలనలో విద్య మరియు పరిశోధనల ఆవశ్యకత గురించి విపులంగా వివరించారు. వారికి ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేంద్రియ వ్యవసాయం, తేనెటీగల పెంపకం, వ్యర్థ పదార్థాల నుంచి కంపోస్టు తయారుచేయటం సమన్వయకర్త డా.ఉదయ్ శంకర్ అల్లం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఉదయ శంకర్, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 4 ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బీవీ సుబ్బారెడ్డి, డీకేడబ్ల్యూ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఏ.శ్రీనివాస్, ఇతర అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాయకులకు నిచ్చెన కరువాయే..

# నేతలకు దండ బరువాయే..!





**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో ప్రముఖులు చేసిన సేవలకు గుర్తింపుగా వారి జయంతులను, వర్ధంతులను జరుపుకుంటూ ఉంటాము. వారు చేసిన ప్రజా సేవకు కానివ్వండి వారందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ రెండు కార్యక్రమాలను, వారి అనుభవాలను ,వారు సేవలను స్మరించుకుంటూ వారి విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పిస్తుంటాం. కానీ వారి జయంతులప్పుడు, వర్ధంతి అప్పుడు ఆ నాయకులకు దండ వేసేందుకు నిచ్చెనలు లేక, దండలు వేసేందుకు నాయకులు సంఘాలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెల్లూరు రూరల్, నగరం మొత్తం మీద సుమారుగా 20 రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేసి ఉన్నారు. కొన్ని విగ్రహాలకు నిచ్చెనలు ఏర్పాటు చేశారు, కొన్ని విగ్రహాలకు నిచ్చెనలులేవు, విగ్రహాలు ఎత్తుగా ఉండటంతో నాయకులకు దండ వేసేందుకు నేతల అలచాట్లు అంతా ఇంతా కాదు. అధికారులు స్పందించి నాయకుల విగ్రహాల వద్ద నిచ్చెనలు ఏర్పాటు చేయాలని విగ్రహం పైకి ఎక్కేందుకు స్టెప్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు, కనీసం వారి వర్ధంతులు జయంతులప్పుడు వారికి పూలదండ వేసి నివాళులర్పించేందుకు నానా యాతన పడాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.

# నిమ్మ మార్కెట్ యార్డ్‌లో అధికారుల్లో నిర్లక్ష్యం : ఎమ్మెల్యే సోమిరెడ్డి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** నిమ్మ మార్కెట్ యార్డ్ అధికారుల్లో నిర్లక్ష్యం పెచ్చు మీరిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. పొదలకూరులోని నిమ్మ మార్కెట్ యార్డును గురువారం ఆయన పరిశీలించారు. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కొన్ని దుకాణాల్లోకి నీరు చేరాయి. దీంతో ఆ దుకాణాల యజమానులు వ్యాపారాలు చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం సోమిరెడ్డి దృష్టికి వెళ్లడంతో ఆయన యార్డును సందర్శించారు. సమస్యను వెంటనే పరిష్కరించాలంటూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఒకటో తేదీ జీతాలు తీసుకొని.. ఇంట్లో హ్యాపీగా పడుకుంటున్నారని దుయ్యబట్టారు. వర్షాలు వచ్చినప్పుడు నీళ్లు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థను సరిచేయిస్తామన్నారు. ఇందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రామాయణ రచయిత వాల్మీకికి ఘన నివాళులర్పించిన డిఎస్‌పి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రామాయణ రచయిత వాల్మీకి మహర్షి ఆదికవిగా పేరుగాంచారని ఆత్మకూరు డిఎస్‌పి కె.వేణుగోపాల్ పేర్కొన్నారు. గురువారం ఆయన తమ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి డిఎస్‌పి వేణుగోపాల్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రామాయణం అత్యంత సదేశాత్మకంగా వాల్మీకి రచించారని డిఎస్‌పి పేర్కొన్నారు. వాల్మీకిని అందరం స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్తానిక ఎస్‌ఐ ఎస్.సాయిప్రసాద్, పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సతీమణి రమాదేవికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారాయణ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పుట్టిన రోజు వేడుకలను, కూటమి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరులోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి నారాయణ చేతుల మీదుగా కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. రమాదేవికి వీడియో కాల్ చేసి హ్యాపీ బర్త్ డే రమా అని నారాయణ విష్ చేయగా హ్యాపీ బర్త్ డే రమాదేవి మేడమ్ అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# చెడిపోయిన చేతిపంపు బోరు మరమ్మత్తులు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు మండలం తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో చెడిపోయిన చేతి పంపు బోరుకు గురువారం గ్రామ సర్పంచ్ కూండ్ల నాగేశ్వరి లక్ష్మీనరసయ్య ఆధ్వర్యంలో మెకానిక్ రాజారత్నం మరమ్మత్తులు చేపట్టారు. గత కొన్ని రోజుల నుంచి చేతి పంపు చెడిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు మరినేని రామకృష్ణ తెలియపరచక వెంటనే గ్రామ సర్పంచ్ కూండ్ల నాగేశ్వరి లక్ష్మీనరసయ్య దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే గ్రామ సర్పంచ్ స్పందించి సంబంధిత అధికారులకు తెలియపరచగా వారు స్పందించి వెంటనే మెకానిక్ రాజారత్నం ఆ గ్రామానికి వెళ్లి స్థానికులతో కలిసి బోరును తీసి కొత్త పరికరాలను వేసి మరమ్మతులు చేశారు. చేతి పంపుల ద్వారా నీళ్లు రావడంతో ఆయా కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**నెల్లూరు/మూలాపేట, మేజర్‌న్యూస్ :** వాల్మీకి జయంతి సందర్భంగా డీఆర్‌డీఏ కార్యాలయంలో అని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.నాగరాజుకుమారి మాట్లాడుతూ.. వాల్మీకి గురించి భృగు గోత్రానికి చెందిన ప్రచేత అనే అతనికి వాల్మీకి అగ్నిశర్మగా జన్మించాడు. పురాణాల ప్రకారం అతను ఒకసారి గొప్ప ఋషి అయిన నారదుడిని కలుసుకున్నాడని, అతనితో తన విధులపై ఒక ఉపన్యాసం చేశాడని కానీ నారదుడి మాటలకు చలించిపోయిన అగ్ని శర్మ తపస్సు చేయడం ప్రారంభించి, 'మరణం' అనే పదాన్ని జపించాడని చెప్పారు. అతను చాలా సంవత్సరాలు తపస్సు చేయడంతో, ఆ పదం 'రామ'గా మారింది. అగ్ని శర్మ చుట్టూ పెద్ద పుట్టలు ఏర్పడి అతనికి వాల్మీకి అనే పేరు తెచ్చిపెట్టాయి. అగ్నిశర్మ, వాల్మీకిగా నామకరణం చేసి, నారదుని వద్ద శాస్త్రాలు నేర్చుకుని, అందరిచే గౌరవించబడే తపస్వులలో అగ్రగణ్యుడు అయ్యాడు. రామాయణం వాల్మీకి చే వ్రాయబడింది. 24,000 శ్లోకాలు, ఏడు ఖండాలు (కణాలు) ఉన్నాయన్నారు. రామాయణం దాదాపు 480,002 పదాలతో రూపొందించబడిందని తెలియజేశారని పేర్కొన్నారు.

# పేదరిక నిర్మూలనే లక్ష్యం : మోపూరు రిషిత



**నెల్లూరు/నవాబుపేట, మేజర్‌న్యూస్ :** శివాజీ యూత్ ఫౌండేషన్, స్టెప్ అప్ ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిరుపేదలకు, శానిటేషన్ సిబ్బందికి ఆహారం, మంచినీరు, దుప్పట్లను కార్పొరేటర్ కరణం మంజుల, హజరత్ నాయుడు, శివాజీ యూత్ ఫౌండేషన్ వైస్ ఛైర్ పర్సన్ మోపూరు రిషిత ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. సమాజంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా శివాజీయూత్ ఫౌండేషన్, స్టెప్ అప్ ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుండడం అభినందనీయమని 33వ డివిజన్ కార్పొరేటర్ కరణం మంజుల, శివాజీ యూత్ ఫౌండేషన్ వైస్ ఛైర్ పర్సన్ మోపూరు రిషిత తెలియజేశారు. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా నెల్లూరు 33వ డివిజన్ పరిధిలోని శానిటేషన్ సిబ్బందికి, స్లమ్ ఏరియాలోని ఏ బ్లాక్, బీ బ్లాక్‌ల లోని నిరుపేదలకు ఇంటింటికి వెళ్లి ఆహారం, మంచినీరు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కరణం మంజుల మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలనతోనే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని తెలిపారు. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రస్తుత వర్షాల నేపథ్యంలో ఇబ్బందులు పడుతున్న నిరుపేదలను, శానిటేషన్ సిబ్బందిని ఆదుకునేందుకు శివాజీ యూత్ ఫౌండేషన్, స్టెప్‌అప్ ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో తమ పర్యవేక్షణలో ఆహారం, మంచినీరు, దుప్పట్లను పంపిణీ చేయడంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో పలుమార్లు తమ విజ్ఞప్తి మేరకు విశేషంగా తమ డివిజన్‌లో సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. అనంతరం శివాజీ యూత్ ఫౌండేషన్ వైస్‌ఛైర్‌పర్సన్ మోపూరు రిషిత మాట్లాడుతూ.. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా 33వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కరణం హజరత్ నాయుడు కోరిక మేరకు కార్పొరేటర్ కరణం మంజుల పర్యవేక్షణలో డివిజన్‌లోని నిరుపేద కుటుంబాలకు, పారిశుధ్య సిబ్బందికి శివాజీయూత్ ఫౌండేషన్, స్టెప్ అప్ ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఆహారం, మంచినీరు, దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. శివాజీ యూత్ ఫౌండేషన్ ఛైర్మన్ డా.మోపూరు భాస్కర్ నాయుడు, తమ సోదరుడు స్టెప్ అప్ ఈవెంట్స్ నేలకుర్తి రమణ సహకారంతో ఇలాంటి సేవ కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో 33వ డివిజన్ ఇన్‌చార్జ్ కరణం హజరత్ నాయుడు, నీలకంఠం భానుతేజ రెడ్డి,148 బూత్ ఇన్‌చార్జ్ మస్తాన్ అలియాస్ చిన్న, బాబి అలియాస్ అనీల్, షఫి, అశోక్, మౌలాలి, శ్రావణ్, పెంచలయ్య, ఆనంద్, నాగరాజు, షఫి, లోకేష్, మురళి, కళ్యాణి, రవి, మస్తాన్, శివాజీయూత్ ఫౌండేషన్, స్టెప్ అప్ ఈవెంట్స్ సభ్యులు, టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరిశోధనా సామర్థ్యంతో నూతన ఆవిష్కరణలు చేయాలి



**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని డీకే బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినుల ఎడ్యుకేషన్ టూర్‌లో భాగంగా,విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సమావేశంలో విద్యార్థులు పరిశోధనా సామర్థ్యంతో నూతన ఆవిష్కరణలు చేయాలని విశ్వవిద్యాలయ కులపతి ఆచార్య విజయ భాస్కరరావు పేర్కొన్నారు. సమాజంలో సమానవకాశాలు కల్పించడం ద్వారా పేదరికాన్ని నిర్మూలించడం సాధ్యమౌతుందని, దీనికి విద్యయే అత్యున్నతమైన మార్గమని విశ్వవిద్యాలయ రిజిష్టార్ సునీత ఉద్ఘాటించారు. విద్యార్థి దశ నుండే సేవా భావాన్ని అలవర్చుకోవడం ద్వారా, సమాజానికి మన వంతు సేవ చేయడానికి మనం మానసికంగా సన్నద్ధమౌ తామని విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కోఆర్డినేటర్ డాక్టర్ అల్లం ఉదయశంకర్ పేర్కొన్నారు. అనంతరం విశ్వవిద్యాలయంలోని ఎన్ఎస్ఎస్, ఇతర విభాగాల సందర్శనలో బాటు, సేంద్రీయ వ్యవసాయం, తేనెటీగల పెంపకం, చెత్తనుండి కంపోస్ట్ తయారు చేయడం వంటి వివిధ అంశాలపై విశ్వవిద్యాలయ ప్రోగ్రాం ఆఫీసరు వెంకట సుబ్బారెడ్డి విద్యార్థినులకు విశదీకరించారు. అనంతరం కాకుటూరులోని జైన్ దేవాలయాన్ని, జిల్లా విజ్ఞాన ప్రదర్శనశాలలో వివిధ అంశాలను పరిశీలించి, జిల్లా సైన్స్ అధికారి కరుణాకర్‌రెడ్డితో విద్యార్థినులు ముచ్చటించి అనేక సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అనంతరం నెల్లూరు జిల్లా మ్యూజియంకు చేరుకొని, అందులోని వివిధ చారిత్రక విషయాలను పరిశీలించారు. ఈ ఎడ్యుకేషన్ టూర్ తమకెంతో అవగాహనను పెంచి, సంతృప్తినిచ్చిందని విద్యార్థినులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులతో బాటు కళాశాల ప్రిన్సిపాల్, ఇంటర్మీడియెట్ బోర్డు జిల్లా ప్రాంతీయ పర్యవే క్షణాధికారి డాక్టర్ శ్రీనివాసులు, హాస్టల్ డిప్యూటీ వార్డెన్ జి.కరుణకుమారి, సభ్యులు పూర్ణచంద్రకుమారి, విజయలక్ష్మి, హాస్టల్ సూపర్ వైజర్ యమున, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని సింగనపల్లి, కంపసముద్రం గ్రామాలలో గురువారం రోజున పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ఎస్.రామమోహన్ తెలియజేశారు. సింగనపల్లిలో వరి, కంపసముద్రంలో సాగులో ఉన్న మిరప పంటను పరిశీలించారు. ఒక ఎకరా వరి పంటకు కావలసినకు 5 సెంట్ల నారుమడిలో ప్రధాన పొలంలో నాటే వారం రోజులు ముందు 1 కేజీ కార్బో ఫ్యురాన్ 3జి గుళికలు వేసుకున్నట్లయితే కాండం తొలుచు పురుగు, ఉల్లికోడు నాటిన నెల రోజులు రాకుండా కాపాడుకోవచ్చునని తెలిపారు. వరిలో నాటుకునే ముందు దుక్కిలో తప్పకుండా 10 కేజీలు జింక్ సల్ఫేట్ వేసుకోవాలి. పై పాటుగాభాస్వరం ఎరువులు వేసుకోరాదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ, అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయం నందు వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించే వాల్మీకి జయంతి ప్రత్యేకత గురించి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికార అభివృద్ధి అధికారిణి బి.హేనసుజున్ మాట్లాడుతూ.. ఎందరో మహనీయులు జన్మించిన పుణ్యభూమి భరత భూమి, ఈ తరం వారు అలాంటి మహనీయుల జీవిత చరిత్రలను తెలు సుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది, వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతారని తెలియ జేశారు. ఈ వాల్మీకి జయంతి కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్, ఈఓ ఎన్.సునీత, సీనియర్ అసిస్టెంట్ యల్.శరణ్య, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి, ఐసీడీఎస్ సిబ్బంది, ఐసీపీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనులకు అండగా నిలిచిన టీడీపీ నాయకుడు




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం తాళ్లూరు గిరిజన కాలనీలో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఎక్కడి నీరు అక్కడే నిలిచి పోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకొన్న టీడీపి నాయకుడు పి.సుబ్బరావు తన సొంత నిధులతో జేసీబీ ఏర్పాటు చేసిన వర్షపు నీరు కాలువలకు అడ్డు పడ్డ చెట్లను తొలగించే ఏర్పాటు చేశారు. కాలనీవాసులు టీడీపీ నాయకుడు సుబ్బారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వంతెనను పరిశీలించిన అధికారులు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని సన్నువారు పల్లి వద్దనున్న వంతెనను గురువారం తెలుగు గంగ ప్రాజెక్టు డైరెక్టర్, స్పెషల్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్, మర్రిపాడు తాసిల్దార్ స్వప్నలు పరిశీలించారు. హై లెవలకు నోచుకోని ఈ వంతెనను స్థితిగతులను ఆరా తీశారు. వర్షాకాలంలో బొగ్గెరు ఉధృతి పెరిగితే వంతెనపై నీరు ప్రవహిస్తోంది. దీంతో సుమారు 15 గ్రామాలకు సంబంధించిన రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. అందువలన ప్రతిసారి ఆయా గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే నానా అవస్థలు పడాల్సి వస్తోంది. ఈ తరుణంలో అధికారులు వంతెనను పరిశీలించారు. దీంతోపాటుగా మండల పరిధిలోని డిసిపల్లి వద్దనున్న సోమశిల ఉత్తర కాలువను కూడా పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ సాయికిరణ్ అధికారులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్షకు 42 మంది అభ్యర్థులు గైర్హాజర్

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** ఏపీ ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్‌కు జిల్లా వ్యాప్తంగా నాలుగు పరీక్షా కేంద్రాలలో 42 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు విద్యాశాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 130 మంది అభ్యర్థులకు గాను 110 మంది అభ్యర్థులు పరీక్ష రాశారని మధ్యాహ్నం సెక్షన్‌లో 130 మంది అభ్యర్థులు గాను 108 మంది అభ్యర్థులు పరీక్ష రాశారని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

# తుఫాన్‌వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందిలేకుండా చూడాలి

**జెడ్పీ సీఈవో మోహన్‌రావు**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తుఫాన్‌వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకోవాలని, తీరప్రాంత గ్రామాలపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నెల్లూరు జిల్లాపరిషత్ సియివో, తుఫాన్‌ప్రభావతి పెన్నానదీపరీవాహక సంబంధిత మండల ప్రత్యేకాధికారి జి.మోహన్ రావు స్దానిక అధికారులకు సూచించారు. కలెక్టర్ ఆదేశాలమేరకు ప్రత్యేకాధికారిగా నియమితులైన మోహనరావు గురువారం ఆత్మకూరుకు విచ్చేసి మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. పెన్నానదీ పరీవాహక గ్రామాల్లో తీసుకుంటున్న సహాయక చర్యలు, జాగ్రత్తలు గురించి ఆయన సమీక్షించారు. ప్రధానంగా వరదలకారణంగా సోమశిల ప్రాజెక్టునుండి అధికంగా నీటిని విడుదల చేసినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు గురించి ఆయన సమీక్షించి ప్రతితీరగ్రామానికి ఒక గ్రామస్థాయి అధికారిని ప్రత్యేకాధికారిగా నియమించాలని ఆయన సూచించారు. తహశిల్దారు, ఇరిగేషన్ ఏయి, ఎస్ఐలు ఒక టీమ్‌గా ఏర్పడి గ్రామాల్లో పర్యటించాలని, ముంపుగ్రామాలను గుర్తించాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఎంపిడివో, ఇవోపిఆర్‌డి,ఆర్‌డబ్ల్యుఎస్ ఏయిలు ఒక బృందంగా ఏర్పడి గ్రామాల్లో ప్రజలకు పరిశుభ్రమైన త్రాగునీటిని సరఫరాచేయాలని, వర్షాలు తగ్గిన అనంతరం గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన అప్పారావుపాళెంలో బాధితుల పునరావాసకేంద్రాన్ని పరిశీలించారు. తాజా భోజనం, పరిశుభ్రమైన తాగునీరు సరఫరా చేయాలని ఆయన ఆదేశించారు. చిన్నపిల్లలకు పాలు కూడా అందుబాటులో ఉంచాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక తహశిల్దారు వి.సుధీర్, ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్, ఇరిగేషన్ ఏయి రాజేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏయి సుదర్శన్, ఉపాధిహామీపథకం ఏపివో ఎం.శిరీష తదితరులు పాల్గొన్నారు.

# కూలిన ఇంటి పైకప్పు.. తప్పిన ప్రమాదం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాలకు పట్టణంలోని దిలావర్భవి వీధిలో ఓ పెంకుటిల్లు పైకప్పు కూలడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వివరాల మేరకు. షేక్ షాహిదా తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో నిదిస్తుండగా గురువారం తెల్లవారుజామున ఒక్కసారిగా ఇంటి పైకప్పు కూలింది. అదృష్టవశాత్తు ఏలాంటి ప్రమాదం సంభవించలేదు. కూలి చేసుకొని జీవనం సాగించే తనను ప్రభుత్వం ఆదుకొని ఇంటి నిర్మాణానికి ఆర్థికసాయం అందజేయాలని ఆమె వేడుకొంటుంది.

# జమ్మలపాలెంలో ఆటో చోరీ..



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం జమ్మలపాలెం గ్రామంలో ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న ఆటో చోరీకి గురి అయినట్లు యజమాని పసుపులేటి మాలకొండయ్య జలదంకి మండలంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుడు పసుపులేటి మాలకొండయ్య మాట్లాడుతూ.. ఆటోతో జీవనం సాగిస్తున్నానని నిన్నటి పగలంతా బాడుగులు తోలుకొని సాయంత్రం ఇంటికి వచ్చి పార్కు చేశానని ఆటో తెల్లవారి సరికి లేదని దీంతో ఒకసారిగా అవాకయానని బాధితుడు గగోలు పెట్టారు. ఆటో లేనిదే తన జీవనం సాగదని పోలీస్ అధికారులు నా ఆటో ఆచూకీ తెలుసుకొని నాకు న్యాయం చేయవలసిందిగా కోరారు. జలదంకి పోలీసులు కూడా విచారణ జరిపి తగు న్యాయం చేస్తామని తెలపడం జరిగిందని బాధితుడు పసుపులేటి మాలకొండయ్య తెలిపారు.

# అధిక వర్షాల వలన దెబ్బతిన్న పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం



**కలువాయి, మేజర్‌న్యూస్ :** కృషి విజ్ఞాన కేంద్రం నెలూరు సమన్వయ కర్త డా. జి.లలిత శివ జ్యోతి ఆద్వర్యంలో ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివ నారాయణ, కేవీకే. వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తల బృందం కలువాయి మండలంలోని వరద ప్రభావిత పొలాలను సందర్శించారు. కోతకు వచ్చిన వరి పొలాలు ఈ గాలి వానకు పడిపోవడం జరిగిందని రైతులు తప్పనిసరిగా పడిపోయిన దుబ్బులను నిలబెట్టి చెరకు గడల వలె కట్టాలని, 5శాతం ఉప్పు నీటి ద్రావణాన్ని పిచికారి చేయాలని శివ జ్యోతి సూచించారు. అదేవిధంగా మినుము పంటలో ఈ వర్షానికి కలుపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది గనుక మినుము రైతులు తప్పనిసరిగా విత్తిన 20-25 రోజుల లోపు లేదా కలుపు 2-3 ఆకుల దశలో ఉన్నప్పుడు ఒక ఎకరాకు 200 లీటర్ల నీటిలో శకేడ్ 800 మి.లీ. లేదా టోర్నాడో/అచ్చీవ్ మెన్ 175 మి.లీ. లేదా పటేలా/ఇరిస్/ఫ్యూసిఫ్లెక్స్ 400 మి.లీ పిచికారి చేయాలని ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివ నారాయణ తెలిపారు. మినుము పంట ప్రస్తుతం రెండు ఆకుల దశలో ఉన్నందున ఈ వర్షానికి చిత్త పురుగులు పంటను ఎక్కువగా ఆశించే అవకాశం ఉన్నది కావున ఒక ఎకరాకు ఆసిఫెట్ 200 గ్రా. మందు ద్రావణాన్ని పిచికారి చేయాలని వ్యవసాయ పరిశోధనా శాస్త్రవేత్త డా. సురేఖ దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డా. డి.విజయ్ కుమార్ నాయక్, మండల వ్యవసాయ అధికారి ప్రతాప్, గ్రామ వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో వాల్మీకి జయంతి వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు తాసిల్దార్ కార్యాలయంలో గురువారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసినటువంటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ స్వప్నతోపాటు డిప్యూటీ తహసిల్దార్ అనిల్ కుమార్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామనగర్ కూడలిలో మద్యం దుకాణం వద్దు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని రామనగర్ కూడలిలో మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దంటూ గురువారం స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. మద్యం దుకాణాలు ఇళ్ల మధ్య వద్దు.. ఊరి బయటే ముద్దు.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ దుకాణం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆలయం ఇళ్ళు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే ప్రధానంగా మహిళలు,చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారన్నారు. గతంలో ఇక్కడ మద్యం దుకాణం ఉండేదని, అప్పట్లో తీవ్ర ఇబ్బందులు పడ్డామన్నారు. ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దని మండల తహశీల్దార్, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేకి వినతులను అందజేశామని చెప్పారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో ఈ ప్రాంత వాసులు, మహిళలు, పిల్లలు, పాల్గొన్నారు.

# రామాయణాన్ని రచించిన ఆదికవి వాల్మీకి : ఎంవిఐ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజానికి సందేశాత్మక రామాయణాన్ని రచించిన ఆదికవి వాల్మీకిమహర్షి అని ఆత్మకూరు మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు పేర్కొన్నారు. వాల్మీకి జయంతిని ప్రతిఏటాలాగానే ఈదపా కూడా గురువారం ఆయన తమ కార్యాలయంలో నిర్వహించారు. వల్మీకి చిత్రపటానికి పూలమాలవేసిన రాములు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి రామాయణాన్ని 23వేల శ్లోకాలతో 7ఖండాలతో రచించారని యన వివరించారు. మానవ జీవితాన్ని సంస్కరించగల మహాకావ్యం రామాయణం అని, అమ్మానాన్నల అనురాగం, పుత్రుల అభిమానం, అన్నదమ్ముల అనుబంధం, బార్యాభర్తల సంబంధం, గురుభక్తి, శిష్యానురక్తి, స్నేహఫలం, ధర్మబలం, వినయంతో ఒదగడం, వివేకంతో ఎదగడం తదితరాలుగా జీవిత పార్శ్యాలెన్నింటినో ఈ రామాయణ రచనలో చూపించారని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ సాహిత్యంలోనే ఆదికావ్యం రామాయణమన్నారు. వాల్మీకిమహర్షి రామాయణాన్ని రచించి ఆదికవిగా కీర్తిపొందారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, వాహనయజమానులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# వాల్మీకికి ఘన నివాళులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రామాయణ రచయిత, ఆదికవి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వాల్మీకివీధిలో వాల్మీకి సంఘ నాయకులు, ప్రజలు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు సుభద్ర. ఉద్యోగులు, సిబ్బంది. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# ఇక అభివృద్ధి పనులపై దృష్టి పెడతాం

- ఆత్మకూరు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా
- నాయకులు, కార్యకర్తల సూచనలతో అభివృద్ధి పనులు
- పార్టీ సభ్యత్వ నమోదులో కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలి
- రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా సీఎం సరికొత్త పాలసీలను తీసుకొస్తున్నారు
- పారదర్శకంగా మద్యం, ఉచిత ఇసుక పాలసీలు
- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గడిచిన మూడు నెలలుగా గత ప్రభుత్వ తప్పులను సరిదిద్దుకుంటూ అప్పుల భారాన్ని భరిస్తూ రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నామని, ఇక నుంచి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు రూరల్, అనుసముద్రంపేట మండలాల పార్టీ ముఖ్య నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించిన మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సభ్యత్వ నమోదుపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తల సూచనలు, సలహాల మేరకు అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఐదు నియోజకవర్గాలను సభ్యత్వ నమోదుకు ముఖ్యమంత్రి ఎంపిక చేసి అబ్జర్వర్లను నియమించారని, అందులో మన ఆత్మకూరు నియోజకవర్గం ఎంపిక కావడం మనందరికి గర్వకారణంగా ఉండన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్ల పార్టీ సభ్యత్వానికి 100 రూపాయలు ఆన్‌లైన్‌లో చెల్లించాలని, సభ్యత్వం పొందిన ప్రతి ఒక్క కార్యకర్త సంక్షేమానికి పార్టీ భరోసాగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. అన్ని మండలాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సభ్యత్వాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రాబోయే ఐదేళ్లలో పరిశ్రమలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటు, వివిధ రెసిడెన్షియల్ కళాశాలల ఏర్పాటు, స్కిల్ కళాశాల ఏర్పాటు, నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గొప్ప సంకల్పంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. ఆత్మకూరులో ఈ ఏడాది నుంచి బీసీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఆలయాల మరమ్మతులకు 5లక్షల వరకు నిధులు మంజూరు చేస్తామని, నాయకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆలయాల అభివృద్ధికి ముందుకు రావాలన్నారు. రూ.50వేల లోపు ఆదాయం ఉన్న ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు రూ.10వేలు ఈ నెల నుంచి మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనులను మొదలుపెట్టనున్నామని, నాయకులందరూ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులను సూచించాలని చెప్పారు. అలాగే మండలానికి ఒకటిన్నర కోటి రూపాయలు సీసీ రోడ్లకు ఉపాధి హామీ పనులు మంజూరయ్యాయని చెప్పారు. అదనంగా మరో ఒకటిన్నర కోటి రూపాయలు నిధులను కూడా మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటాన్నట్లు రూ.5కోట్లతో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు కూడా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్‌లపై చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. అలాగే రేషన్ షాప్ దుకాణాల్లో కూడా అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఆత్మకూరులోని నారంపేట ఇండస్ట్రియల్ పార్కులో పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, ఇందులో స్థానిక యువత పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. తన అభ్యర్థన మేరకు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ నియోజకవర్గంలోని ప్రతి మండలానికి 50 గురుకులాలను మంజూరు చేశారని తెలిపారు. జిల్లాలో ఎంతో ప్రసిద్ధి చెందిన అనుమసముద్రంపేట దర్గాను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఎన్‌ఎం ఫరూక్ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే ప్రత్యేక ప్రణాళిక రూపొందించనున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సరికొత్త నిర్ణయాలు తీసుకుంటున్నారన్న పారదర్శకంగా టెండర్ల ద్వారా లాటరీ పద్ధతిలో మద్యం షాపులను కేటాయించామన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా సరికొత్త మద్యం పాలసీని తీసుకొచ్చి. పేదవాడి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన అన్ని బ్రాండ్ల మద్యాన్ని క్వార్టర్ బాటిల్ రూ.99కే అందుబాటులో ఉంచుతున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి ఇండస్ట్రియల్ పాలసీని ప్రవేశపెట్టారన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామని, ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు ఉన్నవారు వ్యక్తిగత అవసరాలకు ఉచితంగా ఇసుకను తీసుకెళ్లవచ్చు ఏ అధికారి కూడా అడ్డుకోరాని ఎవరైనా అడ్డుకుంటే వారిని సస్పెండ్ చేస్తామని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆత్మకూరు అభివృద్ధితోపాటు జిల్లా సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు స్పష్టం చేశారు. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో కూడా కార్యకర్తలు అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సభ్యత్వ నమోదు ప్రక్రియపై పార్టీ పరిశీలకులు కార్తీక్ పార్టీ నాయకులకు వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు బుల్లెట్ రమణ, సుఖవాసి శ్రీనివాస్, బొల్లినేని గిరి నాయుడు, స్థానిక నాయకులు బొల్లినేని గిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలో గ్రామాభివృద్ధికి పెద్దపీట

- రూ.1.18కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన
- దశల వారీగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా
- 49 కోట్లతో బుచ్చిరెడ్డిపాలెం-ఊటుకూరు రోడ్డు విస్తరణ
- కేంద్ర నిధులు సాధించిన ఎంపీ వేమిరెడ్డికి ధన్యవాదాలు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేస్తే.. మన ప్రభుత్వం పల్లెలను ప్రగతి పథంలోనికి తీసుకెళ్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా కోవూరు మండల పరిధిలో రూ.1.18కోట్ల రూపాయల వ్యయంతో తలపెట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకం ఆవిష్కరించి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఖాళీ ఖజానాతో అధికారం చేపట్టి వీధి లైట్లకు కూడా నోచుకోని గ్రామ పంచాయతీలను కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసుకునే స్థాయికి తీసుకెళ్లిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు గారిదే నన్నారు. గ్రామాలలో మౌళిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తలపెట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల రూపు రేఖలే మారి పోతాయన్నారు. గతంలో గుంతల రోడ్ల పై తట్టెడు మట్టి కూడా వేయలేని పరిస్థితిలో వున్న గ్రామీణ ప్రాంతాలలో ఈరోజు సిమెంట్ రోడ్లు వేసేందుకు నిధులు సమకూర్చి చంద్రబాబు తన పరిపాలన దక్షత చాటుకున్నార న్నారు. అధికారంలోనికి వచ్చిన నాలుగు నెలలోపే కోవూరు గ్రామంలో 55లక్షలు పోతిరెడ్డిపాలెంలో గ్రామంలో 8.5లక్షలు పడుగుపాడులో 22లక్షలు ఇలా చాలా గ్రామాలలో అత్యవసర ప్రాతిపదికన సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 49 కోట్ల రూపాయలు నిధులు సాధించి బుచ్చిరెడ్డిపాలెం – ఊటుకూరు రోడ్డు విస్తరణకు మార్గం సుగమం చేసిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రభాకర్ రెడ్డికి కోవూరు ప్రజానీకం తరుపున ఆమె ధన్యవాదాలు తెలిపారు. 29 కిలోమీటర్ల పొడవు, 33 అడుగుల వెడల్పుతో రహదారి విస్తరించనున్న బుచ్చిరెడ్డిపాలెం – ఊటుకూరు రోడ్డు విస్తరణతో బుచ్చిరెడ్డి పాలెం, కొడవలూరు, విడవలూరు మండలాల్లోని 14 గ్రామాల రోడ్ కనెక్టివిటీ అందుబాటులోనికి వస్తుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు కోవూరు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ గంగా భవాని, కోవూరు మండల తహసీల్దార్ నిర్మలానంద బాబా, ఎంపిడిఓ శ్రీహరి రెడ్డి, కోవూరు మండల టీడీపీ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజ గోపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు గాదిరాజు అశోక్, అశోక్ రెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి, బాల రవి, మాజీ ఎంపిపి వెంకట రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవ మూర్తులకు అబిషేకం, గరుడ సేవ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు గురువారం నాడు పౌర్ణమి తిథి సంధర్బంగా ఉత్సవ మూర్తులకు అబిషేకం, గరుడ సేవ గిరిప్రదక్షిణ ఉత్సవం కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చారణ, మంగళవాయిద్యాలు, బాణాసంచాల మధ్య వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలును ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి పర్యవేక్షించగా ఉభయ కర్తలుగా దేవరపాలెం వాస్తవ్యులు పెనుబాక శ్రినివాసులు రెడ్డి, వసుమతి కుటుంబ సభ్యులు వ్యవహరించగా కార్యక్రమంలో అర్చక సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉభయ కర్తలు భక్తులకు అన్నదానం చేశారు.

## మేస్త్రీలకు హెల్త్ అసిస్టెంట్‌లుగా ఉద్యోగోన్నతి

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో మేస్త్రీలుగా విధులు నిర్వహిస్తున్న దారా జయకుమార్, ఎస్.శ్రీనివాసులు, వై.శ్రీనివాసులు, వి.శ్రీనివాసులులకు హెల్త్ అసిస్టెంట్‌లుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ కమిషనర్ సూర్యతేజ గురువారం ఉత్తర్వులు అందజేశారు. నూతన విధుల నిర్వహణలో మరింత మెరుగైన ప్రతిభను కనబరచాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఆరోగ్యశాఖాధికారి చైతన్య ఉన్నారు.

